క్లుప్తంగా

ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిత

ప్రత్తిపాడు రూరల్: ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాండవులపాలెం గిరిజన బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. రామ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గిరిజన పాఠశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థులకు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కందా వీరాస్వామి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కించి జోగు రాజు, మండల ఉపాధ్యక్షుడు జీడిపల్లి బాబ్జి, విస్తార వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధికి భూమి పూజ

తుని: స్థానిక రాజారాజబాబు మున్సిపల్ పార్కును అభివృద్ధి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి తెలిపారు. పార్కులో రూ.30 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గురువారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, కమిషనర్ వెంకట్రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా కొండరాజులు బాబు జాతర

శంఖవరం: గ్రామంలో కొండరాజులుబాబు జాతర గురువారం వైభవంగా జరిగింది. రైతులు, భక్తులు ఉదయం నుంచి భారీగా పొలాల్లోని స్వామివారి ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రైతులు మెక్కులు చెల్లించుకుని సహపంక్తి భోజనాలు చేశారు. ఎంపీపీ పర్వత రాజబాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పాడిపంటలు వృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఏటా స్వామివారి పండగ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పర్వత వివేక్, పడాల దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిపూడిలో ప్రజాపోరు యాత్ర

శంఖవరం: మండలంలోని నెల్లిపూడిలో గురువారం బీజేపీ నాయకులు ప్రజాపోరు యాత్ర కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గంటా బాలుదొర ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంటా బాలుదొర మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందన్నారు. బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొల్లా శ్రీనివాస్, బాలిపల్లి చక్రరావు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

కోటనందూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు గురువారం వైద్య పరీక్షలు చేశారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యామిని 70 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా ప్రతినెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. స్థానిక తిరుమల మెడికల్స్ అధినేత బొమ్మిడి నాగేశ్వరరావు ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ లగుడు శ్రీనివాసు గర్భిణులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, ఏఎంబీ జిల్లా చైర్మన్ లంక ప్రసాద్, మండలాధ్యక్షుడు సుర్ల రాజు, వైఎస్సార్ సీపీ నాయకుడు కొరుప్రోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవంతి కంపెనీ వద్ద గ్రామస్తుల ఆందోళన

ఏలేశ్వరం: మండల పరిధిలో యర్రవరం అవంతి కంపెనీ వద్ద గురువారం సిరిపురం గ్రామస్తులు ఆందోళనలు చేపట్టారు. 15 రోజుల క్రితం అవంతి కంపెనీకి చెందిన బస్సు కర్రి బెన్నయ్య అనే వ్యక్తిని ఢీకొట్టడంతో ముఖానికి గాయాలై, కంటి చూపుని కోల్పోయాడని గ్రామస్తులు ఆరోపించారు. బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కంపెనీ యాజమాన్యం హామీ ఇవ్వడం ఆందోళనను విరమించారు.

ఏలేశ్వరంలో మహిళల ప్రదర్శన

ఏలేశ్వరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఐప్వా ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డు బాలజీ చౌక్ వద్ద ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏనుగుపాటి అర్జునరావు మాట్లాడుతూ మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. ప్రస్తుత బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో గుల్ల సత్యవతి, బర్రే సరోసని, గుర్రం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి సర్వం సిద్ధం

- ఏలేరు నదిగా వేలాదిగా పుణ్యస్నానాలు ఆచరించనున్న భక్తులు
- ఏర్పాటు పూర్తి చేసిన అధికారులు

ఏలేశ్వరం: మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధమైంది. గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రిని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఏలేరు నదిలోని బ్రాహ్మణరేవు వద్ద వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఏజెన్సీ ప్రాంతంతో పాటు ఏలేశ్వరం, జగ్గంపేట, ప్రత్తిపాడు మండలాల్లోని గ్రామాల నుంచి భక్తులు తరలిరానున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏలేరు నది వద్ద ఏర్పాట్లు చేశారు. ఏలేరు నదికి ఇరువైపులా బారికేడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేశారు. కాశీలో మాదిరిగా ఇక్కడ శివాలయానికి ఎదురుగా శ్మశానవాటిక, ఏలేరు నది ఉండటంతో ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక్కడ శివాలయంలో స్వామివారిని దర్శించుకొంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. ఈ మేరకు అర్చకులు మహేష్, శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే శివాలయానికి భక్తులు పోటెత్తే అవకాశం ఉండటంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఏలేశ్వరం వద్ద ఏలేరు నదిలో పుణ్యస్నానాలకు జేసీబీతో ఏర్పాట్లు

నగర పంచాయతీ ఆధ్వర్యంలో శివాలయం, ఏలేరు నది తదితర ప్రాంతాల్లో పరిసరాలను శుభ్రం చేశారు.

రా.. రమ్మంటున్న జలపాతాలు

ప్రత్తిపాడు రూరల్: మహాశివరాత్రిని పురస్కరించుకుని యాత్రికులను మండలంలోని ధారపల్లి, యరకంపాలెం, తోటపల్లి జలపాతాలు రా..రమ్మంటున్నాయి. ఎత్తయిన కొండలు, ఆ కొండలపై నుంచి సహజ సిద్ధంగా జాలువారే జలపాతాలు, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం మహాశివరాత్రికి యాత్రికులను ఆకర్షిస్తున్నాయి. ఈ జలపాతాల చెంతకు ఏటా జిల్లా నలుమూల నుంచి భారీగా యాత్రికులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. జలపాతాల సమీపంలోని ధారమల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తుల రద్దీకి అనుగుణంగా జలపాతాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

శైవక్షేత్రాల్లో ఏర్పాట్లు పూర్తి

మండలంలోని రాచపల్లి అపీత కుచాంబ సమేత అరుణాలచేశ్వరస్వామి దేశస్థానానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. సాధారణ రోజుల్లోనూ ఇక్కడకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం వేలాది మంది భక్తులు వస్తారని అంచనా. ఈ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే మండలంలోని ఒమ్మంగి ఉమారామలింగేశ్వరస్వామి, ధర్మవరంలోని విశ్వేశ్వరస్వామి, శరభవరంలో రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ముస్తాబైన శివాలయాలు

గోకవరం: మహాశివరాత్రి వేడుకలకు మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి.మండలంలోని కొత్తపల్లి సుమారు 300 ఏళ్ల చరిత్ర కలిగిన రెడ్డిరాజుల కాలం నాటి బాలాత్రిపుర సుందరీ సమేత రాజలింగేశ్వరస్వామి ఆలయం, గోకవరంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి, స్థానిక మురళీనగర్‌లోని సోమేశ్వరస్వామి, తంటికొండలోని అఖిలాండేశ్వరి సమేత జంబుకేశ్వరస్వామి, కృష్ణునిపాలెంలో పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాలను రంగులు, విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

వైఎస్సార్ సీపీలో 100 మంది చేరిక



రాజపూడిలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో తోట నరసింహం

జగ్గంపేట: మండలంలోని రాజపూడి గ్రామానికి చెందిన 100 మంది టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. రాజపూడిలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి తోట నరసింహం, తోట రాంజీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ నిరాటంకంగా కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు అత్తులూరి సాయిబాబు, పెద్దాడ రాజబాబు, తులా రాము, కరుటూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల సుబ్బారావు
- ప్రత్తిపాడులో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రత్తిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల సుబ్బారావు అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కల్యాణ మండపం ఆవరణలో గురువారం నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వరుపుల సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని 4,200 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, డైరెక్టర్ గోళ్ల జయశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బులి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు బెహరా దొరబాబు, జువ్వల చినబాబు, పినిశెట్టి ప్రకాష్, ఆకుల వీరబాబు



ప్రత్తిపాడులో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్న వరుపుల సుబ్బారావు

అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం
- క్రిష్ణాపురంలో ఆత్మీయ సమావేశం

జగ్గంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. మండలంలోని క్రిష్ణాపురంలో గురువారం పార్టీ నేత నక్కా శ్రీను ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళా సంఘాలకు డ్వాక్రా రుణమాఫీ చేసి అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం తోట నరసింహం, ఆయన తనయుడు తోట రాంజీలను పార్టీ నేతలు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు అత్తులూరి సాయిబాబు, పెద్దాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



క్రిష్ణాపురంలో తోట నరసింహాన్ని గజమాలతో సత్కరిస్తున్న నేతలు

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

గండేపల్లి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ గెలిపించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోట నరసింహం సతీమణి తోట వాణి, కోడలు శ్రీనిధి పిలుపునిచ్చారు. ఉప్పలపాడులో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిణ్ని వీరబాబు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, పార్టీ నేతలు కుంచే చినబాబు, పరిమి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు
- ఏలేశ్వరంలో గడపగడపకూ..

ఏలేశ్వరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 16, 17, 19 వార్డుల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ పథకాల రూపంలో చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సీఎం జగన్ గెలుపును ఆపలేరన్నారు. కులమతాలకు అతీతంగా పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిగడం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, పైల విజయ్‌కుమార్, సుంకర సుబ్బారావు, కడింశెట్టి వాసు, శిగడం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో మహిళలకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్
- తునిలో ఎన్నికల ప్రచారం

తుని: వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు, యువనేత దాడిశెట్టి శంకర్ మల్లిక్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలను వివరించారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మంత్రి దాడిశెట్టి రాజాను రెండు సార్లు అత్యధిక మోజార్టీతో గెలిపించారని, వచ్చే ఎన్నికల్లో ఓటువేసి మరోసారి విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



25వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి రాజా తనయుడు శంకర్ మల్లిక్

కాంట్రాక్టు ఉద్యోగుల హర్షాతిరేకాలు



రాంబాబు

కోటనందూరు: ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న వైద్యారోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేసిందని ఏపీ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సుర్ల రాంబాబు అన్నారు. పారా మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నట్టు గత అక్టోబర్‌లో ప్రకటన చేశారన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కాంట్రాక్టు ఉద్యోగులు రుణపడి ఉంటారని తెలిపారు.

రేపు, ఎల్లుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని/తొండంగి: తుని మండలం హంసవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో టవర్స్ నిర్మాణం కారణంగా శని, ఆదివారాల్లో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో జగ్గంపేట డీఈఈ రత్నాలరావు గురువారం తెలిపారు. తుని పట్టణం, తుని రూరల్, తొండంగి, కోటనందూరు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. రైతులకు శనివారం ఉదయం ఇచ్చే కరెంట్‌ను శుక్రవారం రాత్రి 10 గంటలకు, శనివారం మధ్యాహ్నం ఇచ్చే కరెంట్‌ను ఉదయం 6 గంటలకు, ఆదివారం ఉదయం, మధ్యాహ్నం ఇచ్చే కరెంట్‌ను అదేరోజు రాత్రి 10 గంటలకు ఇస్తామని డీఈఈ వివరించారు.

శివుని సంకల్పంతోనే కోటిలింగాల మహాయజ్ఞం

జగ్గంపేట: శివుని సంకల్పంతోనే ఏలేరు నది తీరాన ద్వాదశ జ్యోతిర్లింగాల ఏర్పాటు, కోటి పార్థివ లింగాలతో మహాకుంభాభిషేకం, మహాయజ్ఞం పూర్తయ్యాయని కుమ్మరిలోవ తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీమహాస్వామి అన్నారు. మండలంలోని ఇర్రిపాకలో శృంగేరి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు గత నెల 26 నుంచి 11 రోజుల పాటు కోటి పార్థివ లింగాలకు మహా రుద్రాభిషేకం నిర్వహించారు. గురువారం పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం చేసి కోటి పార్థివ లింగాలను ఏలేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈ మహాయజ్ఞంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు ప్రసాదం, తాగునీరు తదితర వసతులను ఏర్పాటు చేశారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పీఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొన్నారు.



ఇర్రిపాకలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్న సచ్చిదానం సరస్వతీ మహాస్వామి

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ

తొండంగి: మండలంలోని పెరుమాళ్లపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ, నారీశక్తి ఫిట్నెస్ రన్ నిర్వహించారు. విద్యార్థులు కళాశాల నుంచి పెరుమాళ్లపురం బీచ్‌రోడ్డు వరకూ ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులతో ర్యాలీ చేశారు. నారీ శక్తి ఫిట్‌నెస్ రన్‌లో భాగంగా కాకినాడ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పరుగు పందేలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెహర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా పట్టణాభివృద్ధి

- మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి
- తునిలో కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సుధారాణి

తుని: చరిత్రలో నిలిచిపోయేలా పట్టణాన్ని అభివృద్ధి చేసి, ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించినందుకు ఆనందంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక మున్సిపల్ సమావేశపు హాలులో గురువారం చైర్‌పర్సన్ సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం నిర్వహించారు. అజెండాలో పొందిపరిచిన 12 అంశాలను సభ్యులు ఆమోదించారు.

జీరో అవర్‌లో పొగడ్తల వర్షం

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహించిన జీరో అవర్ పొగడ్తలతో నిండిపోయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో 30 వార్డులనూ గెలుచుకోవడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన విషయాన్ని పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. తుని పట్టణానికి తలమానికంగా పొట్టి శ్రీరాములు గణపతినగర్ పార్కును అందుబాటులోకి తీసుకువచ్చినందుకు ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామని చైర్‌పర్సన్ సుధారాణి అన్నారు. కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలు మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కృషి చేసిన మంత్రి రాజాను వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు మనమంతా కష్టపడి పని చేయాలని సభ్యులకు సూచించారు. ప్రజలకు నాలుగున్నర ఏళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

నేడు అన్నసమారాధన

కోటనందూరు: మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో వేంచేసిన కృష్ణసాయి వీరాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఉదయం ఆలయ ధర్మకర్త చోడిశెట్టి బాలాజీరావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. స్థానిక, పరిసర గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- పలువురు మహిళలకు సత్కారం

తుని: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి సూచించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతం ఇస్తోందన్నారు. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు ప్రస్తుతం రాజకీయంగా ఉన్నత పదవులు, ప్రజా ప్రతినిధులుగా పని చేస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ సుధారాణిని సాధన మహిళా సమాఖ్య సభ్యులు సత్కరించారు. అలాగే స్థానిక ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ శ్రీలత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం చైర్‌పర్సన్ సుధారాణిని సత్కరించారు. మహిళా కౌన్సిలర్లు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



తునిలో చైర్‌పర్సన్ సుధారాణిని సత్కరిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

ఏలేశ్వరం: స్థానిక సాయిబాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో చైర్మన్ డీవీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సుంకర హైమావతి ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, ఐసీడీఎస్ సీడీపీఓ సుబ్బలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, కౌన్సిలర్ సుంకర హైమావతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుంకర రాంబాబు, వి.రాజు, కుసుమ కుమారి, మంగాదేవి పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మండల కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసు మహిళా సిబ్బంది దుర్గాభవానీ, జ్యోతి, అశ్విని, శారదాదేవి, భారతిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సై కె.నాగరాజు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్లా శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి దేవానందం, జిల్లా కోశాధికారి పి.చిన్ని, మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకం

సమాజంలో మహిళల పాత్ర కీలకమని రంపచోడవరం సబ్‌డీఎఫ్‌ఓ శ్రీరామారావు, ఫోక్స్‌పేట రేంజర్ ఎం.కరుణాకర్ అన్నారు. మండలంలోని సూదికొండ ఫోక్స్‌పేట రేంజ్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. రేంజి పరిధిలో పని చేస్తున్న మహిళా సిబ్బంది డీఆర్‌ఓ సుజాత, రైటర్ గీత, సెక్షన్ అధికారి వరలక్ష్మి, బీటు అధికారులు మణిక్యం, బుల్లెమ్మ, అరుణశ్రీ, సుభద్రాదేవి, ఠాణాదార్ భువనేశ్వరిలను శాలువాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.



ఫోక్స్‌పేట రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ మహిళా సిబ్బందిని సత్కరించిన అధికారులు